సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 15 ఏప్రిల్ 2025
పేజీలు 8

## తాత్కాలిక ప్రలోభాలకు లోను కాకూడదు



కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

వివరాలు 8లో

### అవినీతిలో కొత్తపుంతలు తొక్కుతున్న

# పోలీస్ శాఖ





- ప్రశ్నించే పాత్రికేయులను మచ్చిక చేసుకునేందుకు మందు - విందు
- ఇదేనా మైత్రి పోలీస్... ఫ్రెండ్లీ పోలీస్.. అని ప్రశ్నిస్తున్న ప్రజలు
- వీరికి అడ్డుకట్ట వేసేవారికోసం ఎదురుచూపులు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో ఉన్న పాత్రికేయులకు ఆదివారం బలుసుపాడు రోడ్డులో ఉన్న ఫామ్ ఆయిల్ తోటలో మధ్యాహ్నం విందు, మందు ఏర్పాటు చేయటంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం పోలీస్ అధికారుల అవినీతిని ప్రశ్నించకుండా ఉండడానికే పాత్రికేయులకు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భజన కార్యక్రమం దిశగా మార్చుకునేందుకు పాత్రికేయులకు మందు - విందు పోలీస్ వారు ఏర్పాటు చేయడం జరిగిందని పలువురు భావిస్తున్నారు. ఇటీవల జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న పోలీస్ శాఖ అవినీతి, విధుల దుర్వియోగం ప్రణాళికలు రూపొందించడంలాంటి ఆరోపణలపై పలు కథనాలు రావడంతో పాత్రికేయులను ప్రసన్నం చేసుకోవడం జరుగుతుందని, పాత్రికేయులకు మందు విందు ఏర్పాటు చేయడంలో అర్థం ఏమిటో... ఉన్నతాధికారులే అర్థం చేసుకోవాలి అని ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు. ఆర్థిక ప్రయాసతో కూడుకున్న ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయాన్ని 2



ధీటయిన రాజ్యాంగాన్ని రూపొందించిన

## ఘనత అంబేద్కర్‌కే దక్కింది

### మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే ఒక దీటైన రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కే దక్కిందని ఆయన ఆశయాల సాధనకు ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. మిగతా 2లో...

### జాతి గర్వించతగ్గ మహనీయుడు

## డా.బీ.ఆర్.అంబేద్కర్

డా.బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలను నేటితరం కొనసాగించాలి..

ఎన్టీఆర్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్



**విజయవాడ బ్యూరో, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** సామాజిక సంస్కర్త విద్యావేత్త న్యాయవేత్త భీంరావ్ రాంజీ (డా.బాబా సాహేబ్ అంబేద్కర్) సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రాతి పదికన రూపొందించిన రాజ్యాంగం నేడు ప్రజాస్వామం పరిఢవిల్లడానికి దోహదపడిరదని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య, జిల్లా మిగతా 2లో...



### రైతుకు కష్టం.. నష్టం కలిగితే

## సహించేది లేదు

- నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తాం
- చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాం
- రైతుకు భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్

2లో

# నేటి నుండి అగ్నిమాపక సేవా వారోత్సవాలు







**విజయవాడ బ్యూరో, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** విపత్తు ఉపశమనం, సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తతో ఉంటుందని డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో అగ్నిమాపక సేవా వారోత్సవాల ప్రారంభ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా విధి నిర్వహణలో అమరుడైన బీహార్ కు చెందిన ఎస్.హెచ్. రవికాంత్ మండల్ కు అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అగ్నిమాపక సేవా వారోత్సవాలను డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ లాంచనంగా ప్రారంభించారు. అగ్నిమాపక సేవా వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుండి 20వరకు అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని డి. మురళీమోహన్ తెలిపారు. రెండవ రోజు అనగా 15న ముఖ్యమైన ప్రజా ప్రదేశాలలో అనగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మాల్స్, మార్కెట్లు, సినిమా థియేటర్లు, మురికివాడల్లో ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 16న ఎల్ పి జీ భద్రత, నిర్లక్ష్యం, అగ్నిప్రమాదాలు, విద్యుత్ భద్రత మొదలైన వాటిని హైలెట్ చేయడానికి అన్ని నివాస అపార్ట్ మెంట్ లలో అగ్ని నిరోధక తనిఖీలు లేదా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 17న విద్యాసంస్థలు లో అగ్నినిరోధక ఉపన్యాసం, అగ్నిమాపక కసరత్తుల నిర్వహణ చేపట్టనున్నామన్నారు. ఈ నెల 18న పరిశ్రమలు, పెట్రోల్ పంపులు, ఎల్ పి జీ నిల్వ గోడౌన్లు, ఆయిల్ ఇన్ స్టాలేషన్ లలో అగ్నినివారణ పై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 19న ఆసుపత్రులలో అగ్ని భద్రతా తనిఖీలు, ప్రథమ చికిత్స అగ్నిమాపక శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఇక ఈ నెల 20న సోసైటీలలో వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహిస్తామన్నారు. అనంతరం అగ్నిమాపక శాఖ వాహనాల ర్యాలీని డి. మురళీమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఎఫ్ఎస్ లు టి.ఉదయ్ కుమార్, జి.శ్రీనివాస్, ఆర్.జ్ఞానసుందరం, డిఎఫ్ఓ ఏవీ శంకర్రావ్, ఏడీఎఫ్ ఓ కె. వినయ్, ఎస్.ఎఫ్.ఓలు ఫైర్మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభించిన సర్పంచ్ సునీత

**కంచికచర్ల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన,, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని సర్పంచ్, వేల్పుల సునీత సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, వారోత్సవాలలో భాగంగా జెండా ఎగురవేసి, వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను అగ్నిమాపక కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి శ్రీనివాసరావు, సిబ్బంది కె ప్రవీణ్ కుమార్,కె జయరాం,జి శేఖర్ బాబు,ఎం శ్రీనివాసరావు,ఎం అశోక్, షేక్ తాజుద్దీన్,బి సంజయ్ వర్మ, జి రాజశేఖర్,జీవి నరస్సయ్య, షేక్ సుభాని, ఎస్ శ్రీనివాస్,జి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ జీర్ణోద్ధరణలకు దాతల భూరి విరాళాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులకు, శ్రీగంగానమ్మ తల్లి అమ్మవారి ఆలయ పున నిర్మాణాలకు లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ ఏ ఆర్ కె చౌదరి 50 వేల రూపాయలు, హైదరాబాద్ విద్యానగర్ నివాసి విసనగిరి బంగారురాజు 30 వేలు, విజయవాడ నివాసి త్రిపురనేని లీలారామ్ 25 వేలు, చాపరాల గాంధీ ప్రసాద్ 20 వేలు, సూరపనేని పరంధామయ్య, నిర్మల దంపతులు 10 వేలు విరాళంగా కమిటీ పెద్దలు నెప్రూా పశువుల సంత, గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షులు వల్లభనేని వెంకట సుబ్బారావు, గుడ్లవల్లేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొట్లూరి రవి, లయన్స్ మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్ సేవా ప్రముఖులు పోలవరపు వెంకట్రావులకు అందచేశారు.




## ఘనంగా ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 కు సమాచారం ఇచ్చి అగ్ని ప్రమాదాలను నివారించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కె హనుమంతరావు అన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఫైర్ స్టేషన్ అధికారి పిఎస్వివి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ కె హనుమంతరావు మాట్లాడుతూ. అనుకోని సమయాల్లో ఇంటిలో అగ్ని ప్రమాదం సంభవిస్తే అగ్ని ప్రమాదాన్ని గమనించిన వెంటనే ప్రతి ఒక్కరూ ఆరుబయట సురక్షిత ప్రాంతాలకు వెళ్లి 101 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. తొలుత డిపో మేనేజర్ హనుమంతరావు జెండా ఊపి వారస్వాగతం ప్రారంభించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## 16 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని క్యాంపు కార్యాలయం వద్ద 19 మందికి రూ.16.68 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటి వరకు మొత్తం 125 మందికి రూ.1,81,71,780 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక తోడ్పాటు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేదలకు సేవ చేయడాన్ని మించిన భాగ్యం లేదన్నారు. ఎవరికి ఎప్పుడు ఎలాంటి కష్టం ఎదురైనా తోడుగా ఉంటానని భరోసా కల్పించారు.

## రిటైర్డ్ పోలీసు సంక్షేమ అధికారుల నూతన భవనం ప్రారంభించిన రాష్ట్ర మంత్రి రవీంద్ర.



మచిలీపట్నం మేజర్ న్యూస్ : రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘ భవనాన్ని మంత్రి కొల్లు రవీంద్ర ఎంపీ బాలశౌరి, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీఆర్ గంగాధర్ రావు, జనసేన నాయకులు బండి రామకృష్ణ, రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘ సభ్యులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## లగ్జరీ స్కూటర్ పోర్ట్‌ఫోలియోను పరిచయం చేసిన వెస్పా

**విజయవాడ మేజర్ న్యూస్ :** శైలి, స్వేచ్ఛలకు పర్యాయపదంగా ఉన్న లెజెండరీ స్కూటర్ బ్రాండ్ వెస్పా, మహోన్నతమైన లగ్జరీ స్కూటర్‌లను అందిస్తూనే విలాసవంతమైన జీవనశైలి అనుభవాలను అందించడంలో తనకంటూ ఒక కొత్త దిశను ప్రకటించింది. విజయవాడలో జరిగిన ఆకర్షణీయమైన ఆవిష్కరణ వేడుకలో, వెస్పా, ఏప్రిలియా కోసం అధీకృత మోటోప్లెక్స్ డీలర్ అయిన ఇన్నోవియా మోటర్స్ అద్భుతమైన 2025 వెస్పా పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించింది. వీటిని కరూర్ వైశ్యా బ్యాంక్ మాజీ మేనేజర్ కె. శ్రీనివాస్, ఎస్బీఐ బ్రాంచ్ మేనేజర్ బాబురావు, శ్రీ వెంకట కనక దుర్గా ట్రావెల్స్ గుండ్ల పుల్లారావుతో పాటుగా ఇన్నోవియా మోటార్స్ ఎండీ భాను ప్రకాష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2డబ్ల్యూ డొమెస్టిక్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ రఘువంశీ మాట్లాడుతూ, కొత్త వెస్పాలు అత్యాధునిక సాంకేతికత, అత్యుత్తమ పనితీరు, సాటిలేని అమ్మకాల తర్వాత, సేవలకు హామీని అందిస్తాయని అన్నారు.

## బాలాజీ బ్యాంగిల్స్ ఆధ్వర్యంలో జాకెట్ ముక్కలు, గాజులు, పసుపు కుంకుమ పంపిణీ



**చందర్లపాడు ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:** చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంటలమ్మ తల్లి శ్రీ అంకమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా నందిగామ పట్టణానికి చెందిన బాలాజీ బ్యాంగిల్స్ అధినేత వెలిశెట్టి వెంకటేశ్వర్లు వారి భార్య వెలిశెట్టి వెంకట్రావమ్మ (లేటు) జ్ఞాపకార్థం గా జాతరకు విచ్చేసిన భక్తులకు సుమారు 1000 మందికి పైగా జాకెట్ ముక్కలు గాజులు పసుపు కుంకుమ పంపిణీ చేయడం జరిగింది. గ్రామ దేవత లైన గంటలమ్మ అంకమ్మ తల్లి జాతరలో పేద మహిళలకు, భక్తులకు సహాయం అందించి తమ భక్తిని చాటుకున్నారు వెలి శెట్టి వెంకటేశ్వర్లు వెంకటరావమ్మ కుటుంబ సభ్యులు. ఈ వితరణ కార్యక్రమానికి చేయూతనందించిన వారి కుమారులు వెలిశెట్టి సురేష్ కుమార్ రవి కుమార్, కుమార్తెలు శ్రీదేవి, రామ లీల, రమణ, నాగలక్ష్మి లను పలువురు భక్తులు అభినందించారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారికి అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అమ్మవారి పూజారులు వారిని దీవించడం జరిగింది.

## మర్రివాడ వద్ద పుల్లేరు వంతెనకు... వెంటనే మరమ్మతులు చేయండి



**పమిడిముక్కల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామం వద్ద పుల్లేరు కాలువపై గల వంతెన స్లాబ్ కుంగి ప్రమాదకరమైన పగుళ్ళు రావడంతో ఈ విషయాన్ని స్థానికులు సోమవారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్థానికులతో కలిసి వంతెనను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడి త్వరితగతిన వంతెనకు రిపేర్లు చేయించాలని కోరారు. లేకుంటే ఈ వంతెన కూలిపోయి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు ఆ పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాడవాడలా అంబేద్కరునికి ఘన నివాళి



**సామాజిక న్యాయ మహా శిల్పం వద్ద ఘన నివాళులు అర్పించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** సోమవారం బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని స్వరాజ్ మైదాన్ (అంబేద్కర్ స్మృతివనం)లోని 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూల మాలలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, జీవన ప్రమాణాలు పెంచేందుకు బాబా సాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనల స్ఫూర్తితో రాష్ట్రం, దేశాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటేందుకు గొప్ప కృషిచేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలో మనం ఇంత స్వేచ్ఛగా, క్రమశిక్షణతో జీవిస్తున్నామంటే దానికి రాజ్యాంగ ఔన్నత్యమే కారణమని, అలాంటి విశిష్ట రాజ్యాంగాన్ని అందించడంలో డా. బీఆర్ అంబేద్కర్ కృషి చాలా గొప్పదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో..**



ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో..**





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఇతర పోలీస్ అధికారులతో కలిసి ముందుగా బీ.ఆర్.అంబేద్కర్ స్మృతివనంలో డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు కె.జి.వి.సరిత, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ఏ.డి.సి.పి. కె.కోటేశ్వరరావు, ఎ.సి. పి.లు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అంబేద్కర్‌కి ఘన నివాళి అర్పించారు.

**వీఎంసీ ప్రధాన కార్యాలయంలో..**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాల యంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యం, కార్పొరేటర్ చైతన్య రెడ్డి, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



**వీఎంసీ మినిస్టీరియల్ & ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

వీఎంసీ మినిస్టీరియల్ & ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం వేడుకలకు ముఖ్యఅతిథి అడిషనల్ కమిషనర్ (జి ) చంద్రశేఖర్‌చే డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల్ నాయక్, వెటర్నరీ డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, మేనేజర్ ఏ.యు.బి.శర్మ, సి సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీహరి కృష్ణ, పి. ఎస్. భగవాన్,అసోసియేషన్ ప్రెసిడెంట్ దారా రాంబాబు, జనరల్ సెక్రెటరీ ఎస్వీఎస్ చలంగారు,చీఫ్ అడ్వైజర్ వి.ఎం.వి.రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ తుపాకుల ప్రతాప్, ట్రెజరర్ సదల నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ వి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గుర్రం వెంకటేశ్వరరావు, ఎల్ శివ నాగ కిరణ్, వి గోపాలకృష్ణ, బి రాజేంద్ర చేతన్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**భారతరత్న డా.బీ.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శనీయం**

**సామినేని ఉదయభాను**





**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రిస్టియన్ పేట, ఆనంద సాయి ఆలయం వద్ద, రైతు బజారు కూడలి వద్ద ఉన్న బీఆర్. అంబేద్కర్ విగ్రహాలకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జనసేన నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషిచేయాలి**

**వైయస్ఆర్ సీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు.**



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** జగనన్న కాలనీలో బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని వైసీపీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ ఆవిష్కరించడం బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలో, బలుసుపాడు రోడ్డులో గల జగనన్న కాలనీలో వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్ వితరణతో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక నాయకులు, జగనన్న కాలనీ వాసులతో కలిసి వైయస్ఆర్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమే...**

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో పట్టణంలో క్రిస్టియన్ పేట, బలుసుపాడు మెయిన్ రోడ్డు, ఇందిరా నగర్ కాలనీ, సాయిబాబా గుడి దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెదెపా నాయకులు, వివిధ హోదాలలో ఉన్న ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు మండలంలో..**



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. గుడ్లవల్లేరు దళిత పెద్దలు, యువకులు నెహ్రూనగర్, ప్రధాన సెంటరులోని విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున 100 బైక్ లతో ర్యాలీ నిర్వహించి మజ్జిగ ప్యకెట్లు, పులిహోర పంపిణీ చేసారు. జయంతి సభ నిర్వహించి కేకులు కట్ చేసి జైభీమ్, జోహార్ అంబేద్కర్, వర్ధిల్లాలి దళితుల ఐక్యత అంటూ నినాదాలతో మార్మోగించారు. ఆర్ అండ్ ఎల్ ఇంజనీరింగ్ కంపెనీ, దళిత పెద్దలు, యువకుల దాతృత్వంతో 2000 మందికి అన్నదానం జరిపి, జయంతి మహోత్సవం నిర్వహించారు. గూడవల్లి దినేష్, దమ్ము శోభనాద్రి, దాసి లక్ష్మణరావు, మామిడిపల్లి రవిల నేతృత్వంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనగా యిలపర్తి లక్ష్మణ రావు ప్రత్యేక ఆకర్షణతో నిలిచారు. కార్య క్రమంలో జె. సుధీర్, వి. గాబ్రియేలు, డి. డేవిడ్, పి. రాంబుజ్జి, జి. రాంబాబు, జి. రవి, పి. రంగారావు, డి.గోపి, కె.ప్రసాదు, జె.సతీష్, వి.రవి కుమార్, జి.కోటేశ్వరరావు, వి.రవి, డి.రవి, ఎమ్.సత్యనారాయణ, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. లంకమాలపల్లి, అంబేద్కర్ నగర్, అంగలూరు, శేరీకల్వపూడి, చంద్రాల, డోకిపర్రు, కౌతరం, కూరాడ, వడ్లమన్నాడు, విన్నకోట, శేరీదగ్గుమిల్లి, చినగొన్నూరు, పురిటిపాడు గ్రామాల్లో దళిత పెద్దలు, యువకులు, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, ఎంపిడిఓ, తహశీల్దార్‌లు కార్యాలయాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, మిఠాయిలు పంచి, బైక్ ర్యాలీలు నిర్వహించి, అన్నదానాలు జరిపారు.

**టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో...**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలం పినపాక గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలకు టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గరికపాటి జయపాల్ ఆధ్వర్యంలో 300 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. అనంతరం తన నివాసంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పళ్ళు పలహారాలు పంపిణీ చేసి డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేములకొండ వెంకటేశ్వర రావు గాలి శ్రీనివాసరావు జగదీష్ కలేకూరి రవి గుణమాల రవి సిపిఐ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ గరికపాటి స్వామి దాస్ పత్తిపాటి ఆదామ్ బేతపూడి చిన్న నరసయ్య లక్ష్మణ్ డీకే ఏం కోటేశ్వరావు సెల్ నాయకులు టి ఎన్ టి యు సి నాయకులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో..**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

**సంస్కరణలకు ఆద్యుడు బాబాసాహెబ్ డా. బీఆర్.అంబేద్కర్**

**ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.**



**గన్నవరం, మేజర్ న్యూస్ :** సోమవారం ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గన్నవరంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దయాల రాజేశ్వరరావు, బోడపాటి రవి కుమార్, జాస్తి శ్రీధర్, చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), దొంతు చిన్న, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, గుండపనేని ఉమా వరప్రసాద్, పుట్టా సురేష్, బుస్సే నాగప్రసాద్, మేడేపల్లి రమ, దేవినేని సులోచన రాణి, తంగిరాల శ్రీనివాసరావు, బడుగు ఝాన్సీ, చేబత్తిన సుజాత, కాసర్నేని రంగబాబు, బత్తిన అమల దాసు, అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు, మండాది రవీంద్ర, మొవ్వ వేణుగోపాల్, చలసాని శ్రీనివాసరావు, మాదాల శ్రీనివాస రావు, మద్దినేని వెంకటేశ్వరరావు, పడమటి రంగారావు, జాస్తి మురళి, కిషోర్, కంచర్ల సూర్య ప్రకాష్, మాతంగి వెంకటేశ్వరరావు, తిరువీధి రంగారావు, తిరువీధి నరేష్, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**కొండపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. కొండపల్లి ఖిల్లా రోడ్డులోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల హాస్టల్లో నిర్వహించిన ఈకార్యక్రమంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. విశాలమైన స్థలంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసేందుకు జి.కొండూరు మండలంలోని వెల్లటూరులో స్థలం ఉందని, అవకాశం ఉంటే అన్ని మౌలిక వసతులతో పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మంత్రి సంధ్యారాణి సానుకూలంగా స్పందించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ పరిపాలన చేస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, సమసమాజ స్థాపనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భీమరాజు గుట్ట శక్తి నగర్ ఏరియాలో..**



కొండపల్లి పురపాలి కలో భీమరాజు గుట్ట శక్తి నగర్ ఏరియాలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శాసనసభ్యులు కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ అంబేద్కర్, జోహార్ జగజ్జీవన్ రామ్ అంటూ నినదించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా జాతి కోసం, జాతీయత కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని, అలుపెరగని పోరాటంతో, స్థిరమైన సంకల్పంతో మన దేశానికి దిశ నిర్దేశం చేసిన ధీశాలి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా కూటమి ప్రభుత్వం ఏపీలో పరిపాలన కొనసాగిస్తోందన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపనకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.

**గన్నవరం వాకర్స్ ఆధ్వర్యంలో...**





**గన్నవరం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద దళితవాడలోని అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఆర్ కిషోర్ మాట్లాడుతూ భావితరాల స్ఫూర్తి, మార్గదర్శకులు అంబేద్కర్ అని ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. వాకర్స్ సభ్యులకు మిఠాయిలను ఈ సందర్భంగా ఆయన పంచారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాకర్స్ నాయకులు కే. యన్ బాబూరావు, గౌరవ అధ్యక్షులు టి యస్. ఆర్ కే.ప్రసాద్, సలహాదారులు, ప్రముఖ న్యాయవాది తిరివీధి వెంకయ్య, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి కోటేశ్వరావు, కభంపాటి సూర్య ప్రకాశ రావు, బ్రహ్మారెడ్డి తదితరులు హాజరైనారు.

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మునిసిపాలిటీ ఈల ప్రోలు రోడ్ ఆంజనేయ స్వామి గుడి సెంటర్‌లో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంద్రకొండ అప్పారావు ఆధ్వర్యంలో స్థానిక ఎస్టి కాలనీ సెంటర్‌లో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ పాల్గొని డా బి ర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాస్,కాంద్రకొండ శ్రీను,రాగాల రాము, చెరుకు ఆనందరావు,పోతురాజు థామస్ పాల్ కంపా జయరావు, మొగిలి నాగేశ్వరరావు, ఇట్టా బాబురావు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చిన్న నందిగామ గ్రామంలో..**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** చిన్న నందిగామ గ్రామంలో స్థానిక గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కేక్ కట్ చేసి పలహారాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక చిన్న నందిగామ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

**పెనుగంచిప్రోలులోని తూర్పు బజారు మాలపల్లి లో...**



**పెనుగంచిప్రోలు మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలులోని తూర్పు బజారు మాలపల్లిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. సీతారామయ్య ఆదేశాలతో బి ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్, మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బోళ్ల రవి కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి చింతల సీతారామయ్య, జిల్లా ఎస్సీ సెల్ నేత తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి, జిల్లేపల్లి, సుదీర్ బాబు, తిరుపతమ్మ ఆలయ మాజీ చైర్మన్లు కాకాని, శ్రీనివాసరరావు, కర్ల. వెంకటనారాయణ,మాజీ జెడ్ పీ టీ సి గజ్జి. కృష్ణ మూర్తి, నల మో లు రాం ప్రసాద్, చుంచు రమేష్,గింజుపల్లి, గోపి,గ్రామ టీడీపీ అధ్యక్షులు కొత్త పల్లి సతీష్ కుమార్, బిజెపి, నేతలు కల్లూరి శ్రీ వాణి, పూలమాలవేసి నివాళులు అర్పించారు.



**అంబేద్కర్ ఆలోచనతోనే దేశ పురోగతి...**

**జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డి వై దాస్**

**పామర్రు మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా పామర్రులోని కార్యాలయంలో సోమవారం ఉదయం జయంతి వేడుకలలో అంబేద్కర్ చిత్రపటానికి పామర్రు మాజీ ఎమ్మెల్యే డివై దాస్ పూలమాలవేసి నివాళులర్పించి, అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి సుబ్బారావు, జొన్నలగడ్డ కేశవరావు, పాగోలు రాజేష్,నత్తా సతీష్,కోనేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్: ఎమ్మెల్యే కుమార్ రాజా**



**పామర్రు మేజర్ న్యూస్ :** బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాల్లో శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ముందుగా పామర్రులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు కార్యకర్తలు తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పామర్రు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేతో పాటు గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర లతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన....**

**మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్**



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా"బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి, పామర్రు టౌన్ సెంటర్‌లో నాలుగు రోడ్ల కూడలి మధ్య ఆయన విగ్రహానికి మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బిఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందిస్తే దాన్ని అమలు చేసే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మంచి పేరు సాధిం చారన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ళ రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పమిడిముక్కలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతి వేడుకలను పమిడిముక్కల మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మర్రివాడ గ్రామంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ లు పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు ఘన నివాళులు అర్పించారు. ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, ఎండిఓ వెంకటేశ్వరరావు, మండలకో ఆప్షన్ సభ్యులు మీర్జా దియానత్ అలీ తదితరులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అగినపర్రు గ్రామంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట మణిరాజు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.





**తోట్లవల్లూరు లో..**



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, బొద్దపాడు, యాకమూరు, గరికపర్రు, దేవరపల్లి తదితర గ్రా మాల్లో అంబేద్కర్ విగ్ర హాలకు నాయకులు, అభిమానులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. బొద్దపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాల యం వద్ద, అలాగే గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**పెదపారుపూడిలో..**



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతి వేడుకలను పెదపారుపూడి మండలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అలాగే అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాల గురించి నాయకులు నేటి యువతకు విశదీకరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఎంపీపీ గోగం సురేష్, అపార్టీ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు, సోహన్ రాజు, పునుగుమాటి బాబురావు లతోపాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..**

**ఎస్టీయూ రాష్ట్ర నాయకులు కొమ్ము ప్రసాద్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయసాధనకు మనమంతా పునరం కితం అవుదామని ఎస్టియు రాష్ట్ర నాయకులు కొమ్ము ప్రసాద్ అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘననివాళులర్పించారు. జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ మాధవ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి, గంగరాజు, మచిలీ పట్నం అర్బన్ అధ్యక్షులు కిరణ్ బాబు,భద్రం, వీరబాబు, అయ్యప్ప, గోపాలకృష్ణ,పెదన మండల అధ్యక్షులు రాజేష్, పాల్గొని అంబేద్కర్ కి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ ఈ దేశంలో కులరక్కసిని తరిమికొట్టాలని చక్కని రాజ్యాంగాన్ని రచించారని అందులో పౌర విధులు, పౌర హక్కుల పై అవగాహన కల్పించడం,కట్టు బానిసత్వాన్ని నిరోధించేటువంటి చట్టాలు కల్పించారన్నారు. మంచి న్యాయ వ్యవస్థ,సుపరిపాలనా వ్యవస్థ ఆర్థిక వ్యవస్థ, ఇలా అనేకమైన అంశా లను రాజ్యాంగంలో పొందుపరిచిన మహా జ్ఞాని ప్రపంచ మేధావి అంబేద్కర్ అని వారికి ఇవే తమ ఘన నివాళి అని అన్నారు.

# వాడవాడలా అంబేద్కరునికి ఘన నివాళి



మనందరి ఆశాజ్యోతి అంబేద్కర్...

గోపు సత్యనారాయణ

మచిలీపట్నం మేజర్ న్యూస్: మనందరి ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన జన్మ దినం సందర్భంగా కానూరు పంచాయతీలోని చిన్న కానూరు హరిజనవాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కానూరు గ్రామ సచివాలయం దగర అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి గ్రామ సభను నిర్వహించారు. అ ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్, పంచాయితీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు, వీఆర్వో గోవింద రాజులు, పీతా రాము, బొమ్మిడి పెద ఏడుకొండలు, బాలిశెట్టి నాని, గోపు వెంకట రమణ,మోకా పెద వెంకన్న, తిరుమలశెట్టి పిచ్చయ్య, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ వర్కర్స్, బుక్ కీపర్స్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో..



మచిలీపట్నం మేజర్ న్యూస్ : సోమవారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది సమక్షంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కంచికచర్ల పోలీస్ స్టేషన్లో..



కంచికచర్ల మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల తలరాతలు మార్చిన ఒక మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని ఎస్సై బోనగిరి రాజు అభివర్ణించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్ఐ సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యర్రా వేణు, సిబ్బంది రాణి,మురళి,అశోక్,అనీష్,నాగరాజు,వీరబాబు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో..



కంచికచర్ల మేజర్ న్యూస్ : అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఫోటో కి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాస్, ఎంఈఓ బాలాజీ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,ఎంఆర్ఓ ఆఫీస్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జై భీమ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో..



కంచికచర్ల మేజర్ న్యూస్: కంచికచర్ల రాష్ట్ర జై భీమ్ మహిళా సంఘం అధ్యక్షురాలు దియ్యాల జోజిమేరి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయాల గురించి వివరిస్తూ అందరికీ అంబేద్కర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జై భీమ్ కమిటీ సభ్యులు నీలి రంగు చీరలు ధరించి జండాల తో జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ కాలనీ నుండి చెవిటికల్లు సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ప్రదర్శన గా వెళ్లారు. అంబేద్కర్కి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి కేకు, స్వీట్లు పంపిణీ చేశారు. జై భీమ్ మహిళా సంఘం చేసే సేవా కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడి, ఎంపీపీ పాఠశాలలోని బాల,బాలికలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. బాల బాలికలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అంగన్వాడి,ఎంపీపీ పాఠశాలలకు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాశం మెరీమ్మ,గుడి బండ్ల ఈశ్వరి, మీసాల జ్ఞాన సుందరి, కలతోటి సునీత బర్రి బుజ్జి దగ్గుపాటి అక్కమ్మ యాదాల సంధ్య, బిట్ర పద్మ,గంతోటి జ్ఞాన సుందరి, బెజ్జం ఝాన్సీ, రాణి,కలమల కుమారి, మహంతు జ్ఞాన సుందరి,పెండం ఝాన్సీ, కర్నాటక రాజేశ్వరి, బొద్దు కొండమ్మ, గంతోటి శాంత, కుమారి,పోతుల శాంతమ్మ, లింగాల బుజ్జి బెజ్జం సుజాత,రాణి,గుడిసె నాగలక్ష్మి, కామ వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థత గురై ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మేజర్ న్యూస్: తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కూడా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తిరిగి అస్వస్థతకు గురయ్యారు. గత రెండు రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఆయన అంబేద్కర్ వేడుకలను నియోజకవర్గంలో నిర్వహించేందుకు గాను సోమవారం వివిధ గ్రామాల్లో పర్యటించారు. పామర్రు మండలం, మొవ్వ మండలం కూచిపూడి, పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన పర్యటించి అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, అసలే అనారోగ్యంతో ఉన్న కారణంగా తిరిగి అస్వస్థతకు గురయ్యారు. వెంటనే నాయకులు హుటాహుటిన ఆయనను పామర్రులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎండబెడుమి కారణంగా అస్వ స్థ గురయ్యారని వైద్యులు పేర్కొని వెంటనే సెలైన్ ద్వారా ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం కుటుంబ సభ్యులు విజయవాడ తరలించారు. ఎమ్మెల్యేతో పాటు పర్యటనలో పాల్గొన్న కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, జనసేన పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పార్టీ నాయకులు చాట్ల రమేష్, ఆయన అస్వస్థ తకు గురైన వెంటనే హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

## రామచంద్రాపురంలో..



ఏ.కొండూరు, మేజర్ న్యూస్: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు కృష్ణకొప్పాల బాబు, అలవాల నాగ ప్రసాద్ రెడ్డి, పందిళ్ల నాగరాజు,, యువత పాల్గొన్నారు.

## యావత్ ప్రపంచానికి అంబేద్కర్ ఆదర్శనీయం

దేవరపల్లి విక్టర్ బాబు



గన్నవరం, మేజర్ న్యూస్ : సోమవారం ఉదయం దళిత వాడ అంబేద్కర్ పార్క్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎం.ఈ.ఎఫ్ అధ్యక్షులు డి.ఏసు బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా యమ్ ఈ యఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరపల్లి విక్టర్ బాబు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యమ్ ఆర్ పి యస్ నాయకులు మంద వేణు బాబు, అధికారి ప్రతినిధి కోట కృష్ణ మోహన్, అగ్నిపర్తి అంబేద్కర్,హై కోర్ట్ అడ్వొకేట్ తోమంద్రు విజయసారధి, దేవరపల్లి రాబర్ట్ జాన్సన్, అడ్వొకేట్ నల్లమోతు రమేష్, కొడాలి వరప్రసాద్, తిరివీధి రంగరావు, వల్లూరి చక్రవర్తి, వేమండ అభినేష్, బుల్లియ, దువ్వూరి రాజు, ఉడుముల దుర్గారావు, లాము కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెంలో 134వ జయంతి వేడుకలు



కోదూరు మేజర్ న్యూస్: వేటపాలెంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలలో బహుజన్ సమాజ్ పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం కన్వీనర్ మద్దాల బాలయ్య పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ప్రామాణికంగా మనం తీసుకుని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కమిటీ సభ్యుడు పోలాబత్తిన రాంబాబు, పోలబత్తిని కృష్ణ పోలాబత్తునలక్ష్మణ రావు పాలాబత్తిన వంశీకృష్ణ పోలాబత్తిన చౌదరి తదితరులు పాల్గొని సభను విజయవంతం చేసి ఉన్నారు.

## కోడూరు 8వ వార్డులో..



కోడూరు మేజర్ న్యూస్ : కోడూరు మండలం ఎనిమిదో వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జనసేన కూటమి నాయకులు నివాళులర్పించారు.

## పోలీస్ స్టేషన్లో బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



నందిగామ, మేజర్ న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు కొనియాడారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకను నందిగామ పోలీస్ స్టేషన్లో సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో కోమటి సుధాకర్



జి.కొండూరు మేజర్ న్యూస్ : వెల్లడం గ్రామంలో ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ నాయకులు యలమర్తి నాగరాజు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కోమటి సుధాకర్ రావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేకును కట్ చేయడం జరిగింది. తదుపరి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో అన్నదానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి ధర్మరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కోమటి యూత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దివిసీమలో అంబేద్కర్ జయంతి వేడుకలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : దివిసీమలో భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మదిన వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీతాయలంకలోని అంబేద్కర్ విగ్రహానికి పులిగడ్డలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ప్రభుదాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి దేశానికి ఆయన చేసిన సేవలను ఆడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నియోజకవర్గకోఆర్డినేటర్ అందే శ్రీరామ్మూర్తి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి శ్రీమన్నా రాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. పారిశ్రా మిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ తన కార్యాలయంలో అంబే ద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని వేడుకలు ఘ నంగా నిర్వహించారు.

## వేకనూరులో..



వేకనూరు గ్రామంలో ఘనంగా బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా పామర్రు మాజీ శాసనసభ్యులు డివై దాస్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ పాల్గొని అంబేద్కర్ ఆశయాల గురించి మాట్లాడారు. పుట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ వుంది మంది మహిళలు స్వయంగా అంబేద్కర్ విగ్రహాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామస్తులకు విందు భోజనం ఏర్పాటు చేసి జయంతి సమావేశాన్ని నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత తమకు చేసిన గొప్ప మేలుకు ప్రతీకగా ప్రతి సంవత్సరం ఈ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు.

## బందలాయి చెరువులో ..



మండల పరిధిలోని పరిధిలోని కొత్తపేట గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు పెద్ద సంఖ్యలో చిన్నారులు యువత బర్త్ డే కేకు కోసి జై భీమ్ నినాదాలతో నినదించారు. ముఖ్య అతిథిగా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్ పాల్గొన్నారు. అంబేద్కర్ యూత్ సభ్యులు బొంతు నరేష్, మేరుగ రణధీర్, మద్దాల ధర్మారావు, మద్దాల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గల నరుకుళ్ళపాడు, రంగాపురం, కూనప రాజు పర్వ, మద్దుల పర్వ, శ్రీరాంపురం గ్రామాలలో సోమవారం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సిసి రోడ్లను ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేవాలయంలో పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాదు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా సిమెంట్ రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. దాదాపుగా అన్ని గ్రామాల్లో సిమెంట్ రహదారుల నిర్మాణం పూర్తి అవుతున్నాయని అన్నారు. గ్రామంలో ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనులకు కూడా నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇళ్ళస్థలాల సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి, అర్హులైన వారికి 3 సెంట్ల చొప్పున స్థలాలు పంపిణీ చేస్తామని అన్నారు. నరుకుల్లపాడు గ్రామానికి రూ. 23 లక్షలతో సిమెంట్ రోడ్డు పనులు పూర్తి చేశామని, రంగాపురం గ్రామంలో రూ. 75.3 లక్షలతో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు నిర్మించామని, రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో రూ.1.22 కోట్ల వ్యయంతో సిసి రోడ్ల నిర్మించామని, కూనప రాజు పర్వలో రూ. 57 లక్షల నిధులతో రోడ్ల నిర్మించామని, మద్దులపర్వ గ్రామంలో రూ. 45.9 లక్షలతో సిసి రోడ్ల నిర్మించామని, శ్రీరాంపురం గ్రామపంచాయతీ పరిధిలో రూ. 22.45 లక్షలతో రోడ్లు నిర్మించమని ఆయన అన్నారు.ఇవికాక నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వెల్లడించారు. ఇప్పటికే గుంతలు రహదారులుగా అభివృద్ధి చేసేందుకు మరమత్తు పనులు చేపట్టినట్లు కూడా పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కి ఘనస్వాగతం లభించింది. టీడీపీ కూటమి కుటుంబ సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి సర్పంచ్ అట్లూరి శ్రీనివాసరావు నాదెళ్ల చెన్న కేశవరావు (కేశి బాబు), పాలంకి మురళీమోహన్ రెడ్డి, చేబ్రోలు రాజు, కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, రాయుడు వెంకటేశ్వరరావు నూనె అప్పి రెడ్డి, రామిరెడ్డి, జానలపాటి వేణుగోపాల రెడ్డి, రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మల్లాది రాణి, ఉప సర్పంచ్ కొండపల్లి బాబు, చాట్ల చందా మల్లాది పోతురాజు, కూటమి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింగలూరులో చెత్త సేకరణకు రిక్షా, డస్టుబిన్లు అందజేత






**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** చంద్రాల పంచాయతీకి తడి చెత్త పొడి చెత్త సేకరణ రిక్షా, ఇంటింటికి తడి పొడి చెత్త సేకరణ డస్ట్ బిన్లు అందజేసే కార్యక్రమం ఏప్రియల్ 15న ఉదయం 11 గంటలకు జరుగుతుంది. భాగ్య విధాత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగలూరు హోమ్ ఎకో ఫ్రెండ్లీ ప్రోడక్ట్స్"షీ"(మహిళలు నిర్వహిస్తున్న విస్తరాకుల తయారీ కేంద్రం)సౌజన్యంతో బండారు బ్రహ్మారావు శీతామహలక్ష్మి కమ్యూనిటి హాల్, సింగలూరులో జరిగే డస్టుబిన్లు అందచేసే కార్యక్రమంకు ముఖ్యఅతిధులుగా ఎంపిడిఓ టి. విజయసారధి, తహశీల్దార్ బి. లోకరాజు, చంద్రాల సర్పంచ్ కె. అర్జున రావు, కార్యదర్శి సి.హెచ్. రాజేష్ లు పాల్గొంటారని, సింగలూరు గ్రామస్తులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భాగ్యవిధాత చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బండారు శ్యామ్ కుమార్ కోరారు.



## అంబేద్కర్ ఆశయాలను అమలు చేయడమే వైసీపీ లక్ష్యం

**నందిగామ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నందిగామ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీ సెంటర్, ముక్కపాటి నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నంది గామ గాంధీ సెంటర్‌లో బహుజన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి అని, వివక్షకు గురైన అణగారిన వర్గాలను ఉన్నత స్థితిలో నిలిపిన మహోన్నత శక్తి అని అన్నారు. భారతదేశంలో ఎవరికి దక్కని అరుదైన గౌరవం ప్రపంచ ప్రఖ్యాత కొలంబియా విశ్వవిద్యాలయంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించారని గుర్తుచేశారు. ప్రపంచమే గుర్తించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను సాధించడంలో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుంటారని, గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు అండగా నిలిచారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, అభ్యుదయవాదులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్

**నందిగామ, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నందిగామ పట్టణం కాకాని నగర్ లో సోమవారం నాడు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో, నందిగామ పట్టణం 9వ వార్డు ముక్కపాటి కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ సెల్ నేతలు, కూటమి నేతలతో కలిసి పూలమాలవేసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ.పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని తెలియజేస్తూ ఈనాడు మనము ఇటువంటి ఉన్నత స్థానంలో ఉండటానికి కారణం ఆ మహనీయుడేనని అంతటి మహోన్నత వ్యక్తికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీకు ఆదుకోవాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** ఏ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో ఉపాధి కూలి పోతనబోయిన విజయలక్ష్మి పనికి వెళ్లి పని ప్రదేశంలో కిందపడి కాలు విరిగింది. ఆమె ప్రస్తుతం ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. హాస్పటల్లో చికిత్స పొందుతున్న విజయలక్ష్మిని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పానెం ఆనందరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆమెకు వైద్య ఖర్చులు అందించి ఆమెకు ఆరోగ్యం బాగుపడే వరకు కూలి వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## పకృతి వ్యవసాయంతో ఆరోగ్యమైన సమాజం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఘంటసాల మండలం చిట్టూర్పు గ్రామ సచివాలయంలో ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం గురించి అందరికి అవగాహన ఉండాలని చిట్టూర్పు సెక్రటరీ శ్రీలక్ష్మి కృష్ణవేణి తెలిపారు. యల్1 అచ్చిమాంబ దేవి, యల్2 వీర వెంకటరావు, యల్ 3 లత తదితరులు మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ గురించి, 365రోజులు నేల తేమ గా ఎలా ఉంచుకోవాలి దాని గురించి, ఇంకా పి ఎం డి యస్ గురించి అవగాహన కల్పించాలని సూచిస్తూ ప్రకృతి వ్యవసాయం ద్వారానే భూసారం పెరుగుతుందని అందరూ ఈ ప్రకృతి వ్యవసాయం ద్వారా మేలు పొందవచ్చని తెలిపారు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మడం చట్ట ప్రకారం నేరం



**గన్నవరం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ :** సోమవారం ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలో బాపులపాడు మండలంలో గల మడిచర్ల, కొయ్యూరు గ్రామాల్లో నవోదయం 2.0 లో భాగంగా గ్రామ ప్రజలు, గ్రామ పెద్దల సమక్షంలో కళా జత ప్రోగ్రాం ను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నాటు సారాయి వలన కలిగే అనర్థాలు గురించి, నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మడం చట్ట ప్రకారం నేరం అని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుట్ట సురేష్, మోటూరి శ్రీనివాస్, దేవినేని సత్యనారాయణ, కొయ్యూరు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గన్నవరం ఎక్సైజ్ సీఐ సురేఖ, ఎస్ఐ చందా అల్లూరయ్య, ఉయ్యూరు ఎస్ఐ ఎన్. కళ్యాణి, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు యువత ఆదర్శనీయంగా తీసుకోవాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఘంటసాల అంబేద్కర్ నగర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటాలకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలదండలు వేసి నివాళులర్పించారు. జై భీమ్ అంటూ నినాదాలు చేశారు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి సుబ్బారావు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో బి విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ డి సుధారాణి ఆధ్వర్యంలో శ్రీకాకుళం బాలికల వసతి గృహంలో వార్డెన్ సుందరి ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలదండ వేసి ఘన నివాళులర్పించారు

# ప్రజల గుండెల్లో నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్

## యంఆర్పీయస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలిషా మాదిగ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు విజయవాడ, తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వం, యంఆర్పీయస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంఆర్పీయస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలిషా మాదిగ మాట్లాడుతూ ఒక న్యాయ వాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ అన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ... దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని అన్నారు. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు, తదితర వర్గాలకు సమన్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. మనం చూసుకుంటే 125 సంవత్సరాలకు పైగా చరిత్ర గల కొలంబియా యూనివర్సిటీలో చదివిన విద్యార్థులలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన విద్యార్థి ఎవరు అని సర్వే చేయగా అతను మన భారతదేశ ముద్దుబిడ్డ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని తేల్చిన అమెరికా ప్రభుత్వం వాళ్ల 100 డాలర్‌పై ఆయన చిత్రపటాన్ని ముద్రించి ప్రపంచ వ్యాప్తంగా గౌరవాన్ని ఇచ్చారు. కానీ స్వతంత్రం వచ్చిన అప్పటినుంచి ఇప్పటివరకు మన భారతదేశాన్ని పాలిస్తున్న పాలకుల్లో ఎవరూ కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని మన కరెన్సీ పై ముద్రించక పోవడం ఆయన గొప్పతనాన్ని గుర్తించలేకపోయారు అనడానికి నిదర్శనం. కావున ఆయన జయంతి సందర్భంగా మన కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని కోరుతూ... ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మంద వెంకటేశ్వ రరావు మాదిగ, లింగాల నరసింహులు మాదిగ, కంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, నూక పోగు ఏసు మాదిగ, కటికల సైదులు మాదిగ, వేల్పుల సురేష్, బేతపూడి జనార్ధన్, జిల్లా సురేష్, అంజి, తదితరులు పాల్గొన్నారు.



# జై భీమ్ జై జై సమ్విధాన్

## కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్ హెడ్ వల్లూరు భార్గవ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ, పలు ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్ హెడ్ వల్లూరు భార్గవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వందల సంవత్సరాలు ముస్లింలు, క్రైస్తవులు మన దేశాన్ని పాలించారు. అప్పుడూ లేని భయం ఇప్పుడు ఎందుకు బయటికి వచ్చిందనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు రెండు మూడు విషయాలు గుర్తుపెట్టుకోవాలన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉన్నంతవరకు దేశ ఏమీ కాదని గుర్తు పెట్టుకోవాలన్నారు. బీజేపీ పరిస్థితి అది కాదు. వారి నాగపూర్ ఆర్‌యస్‌యస్ రాజ్యాంగం కోసం ఎన్నో అబద్ధాలను నిజంగా చిత్రీకరెంచి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఆర్‌యస్‌యస్ రాజ్యాంగం ద్వారా పిల్లలు చదువుకునే పాఠ్యపుస్తకాల్లోని చరిత్రను మార్చి ఏదో సాధిద్దాం అను కుంటున్నారనీ ఆరోపణలు చేశారు. చివరికి, మన అంబేద్కర్ రాజ్యాంగమే గెలుస్తుందనీ, అది సమానత్వానికి, స్వేచ్ఛకు ప్రతీక. ఎన్నో వేల సంవత్స రాల ఆధారాలపై నిర్మించబడిందని, జయంతి రోజున గుర్తించుకోవాల న్నారు. అంబేద్కర్‌కి నివాళులర్పించిన వారిలో పలు సంఘాలకు చెందిన ప్రొఫెషనల్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో.. ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ డివిజన్లో, జనసేన పార్టీ జిల్లా క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సూచన మేరకు ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్‌కి నివాళులర్పించడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, జనసేన పార్టీ పిఎసి సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్లు రావి సౌజన్య, మల్లెపు విజయలక్ష్మి, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గాదిరెడ్డి అమ్ములు, కమ్మిలి రంగా, దోమకొండ అశోక్, రామాయణపు కోటి, పలిశెట్టి తేజ, పాచం సుజాత, బండి కోమలి, పోతిరెడ్డి రమణ, ఎస్ ఎన్ మూర్తి, స్టాలిన్, అజయ్ వర్మ ఠాకూర్, ఎమ్ రాజేష్, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, రత్నం నాగేశ్వరరావు, మద్దిల రామకృష్ణ, రుద్ర శేఖర్ నాయుడు, రాజేంద్రప్రసాద్, యలమంచిలి నరేష్, బండ్రెడ్డి రవి పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు తాత్కాలిక ప్రలోభాలకు లోను కాకూడదు

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థి జీవితంలో తాత్కాలిక ప్రలోభాలకు లోను కాకుండా దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు ఉద్బోధించారు. మంగళవారం నగరంలోని రామా నాయుడుపేట లేడీ ఆంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహంలో జిల్లా కలెక్టర్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న ప్రలోభాలకు లోను కారాదని, దానివల్ల జీవితంలో చాలా నష్టపోవలసి వస్తుందని హితవు పలికారు. తాత్కాలికం కంటే ఉన్నత లక్ష్యాలతో దీర్ఘకాలిక సంతోషాలపై దృష్టి పెట్టాలన్నారు. మంచి ఎవరు చెప్పినా అది అనుసరించాలని అప్పుడే వారికి చక్కని భవిష్యత్తు ఉంటుందన్నారు. వసతి గృహంలో ఉన్న నోటీసు బోర్డును చూపిస్తూ అందులో ఉదయం 5 గంటలకే నిద్రలేవాలి, చదువుకోవాలి అని రాసి ఉండటం గుర్తుచేస్తూ ఆ విధంగా చేయడం వల్ల మనలో ఒక క్రమ శిక్షణ, చదువు పట్ల ధ్యాస కలుగుతుందన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒకసారి ఆ ఊబిలోకి వెళితే తిరిగి బయటకు రావడం చాలా కష్టమని ఉద్బోధించారు. ఇప్పుడున్న యుక్త వయసులో ఆకర్షణతో పక్కదారి పడితే భవిష్యత్తు కోల్పోవాల్సి వస్తుందన్నారు. సెల్ఫోన్ వినియోగం కూడా తగ్గించాలని మంచి పనికి కొంత సమయం కేటాయించాలని విలువైన సమయాన్ని,ఆరోగ్యాన్ని వృధా చేసుకోవద్దన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విదేశీ విద్యా దీవెన, వసతి గృహాల సౌకర్యాన్ని వినియోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఇటీవలి ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ అందరికీ మంచి జరగాలని శుభాకాంక్షలు తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షాహిద్ బాబు, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి ఈఈ ఎన్ రాయన్న, వసతి గృహ సంక్షేమ అధికారి నటరాజు రాణి, పలువురు ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శం

## టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం విజయవాడ విజయ డైరీ పాల ఫ్యాక్టరీలో పాల ఫ్యాక్టరీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ – 3 ఇంచార్జి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రెంటపల్లి శ్యామ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయని అంబేద్కర్ ప్రపంచ దేశాలకు ఆదర్శం అన్నారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజలకు లభించిన హక్కుల వలన భారతదేశ పౌరులు ప్రతి ఒక్కరు స్వేచ్ఛ, స్వాతంత్రాలతో జీవిస్తున్నారు అన్నారు. ఆయన అనగారిన దళిత బహుజన పీడిత ప్రజల బానిస సంకెళ్లను తొలగించిన మహానేత



ఆయన కీర్తి అజరామరం ఆ మహానేతకు కుల, మతాలకు అతీతంగా భారత దేశ ప్రతి ఒక్క పౌరుడు ఘన నివాళులు అర్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ పాల ఫ్యాక్టరీ రిటైర్డ్ ఉద్యోగులు జీవరత్నం, లాజరు, వెంకటేశ్వరరావు, కామెళ్ళ చంటిబాబు, ప్రస్తుత పాల ఫ్యాక్టరీ ఉద్యోగులు కామెళ్ళ చంటిబాబు, జి. సురేష్ బాబు, కిషోర్ కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999